శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# మాస్టార్‌గా మారిన మంత్రి నారాయణ



**నెల్లూరు, మార్చి 24 ప్రభాతవార్త–విద్య** సోమవారం రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ నెల్లూరు నగరంలోని ప్రభుత్వ పాఠశాలల పనితీరు , వసతుల కల్పన తదితర అంశాలపై ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఇందులో భాగంగా స్థానిక 52వ డివిజన్ గోల్లవీధిలోని ఉర్దూ పాఠశాలను మంత్రి నారాయణ సందర్శించారు. ఈ సందర్బంగా మంత్రి నారాయణ తమ పాత రోజులను గుర్తుచేసుకున్నారు. మాస్టారుగా మారి విద్యార్దులకు విద్యాబోదన చేశారు. విద్యార్దులు బాగా చదివి క్రమశిక్షణతో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకునే విద్యార్దులు అందరికి నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు తమ కూటమి ప్రభుత్వం నిబద్దతతో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్ద కమిషనర్ సూర్యతేజ, నాయకులు మైనుదీన్, తదితరులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి ఒక్క రూపాయి చెల్లిస్తే చాలు



**నెల్లూరు, మార్చి 24, ప్రభాతవార్త–వైద్యం** నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మరి కొద్ది రోజుల్లో పూర్తినుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.165 కోట్ల హక్కుల నిధులతో మిగిలిపోయిన 10 శాతం పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. గతంలో 5 వేల రూపాయలు ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఫీజును ముఖ్యమంత్రితో మాట్లాడి కేవలం ఒక్క రూపాయి తీసుకునేలా ఒప్పించడం జరిగిందన్నారు. సోమవారం నగరంలోని రామ్మూర్తినగర్, సుబేధార్‌పేట, సంతపేట, రంగనాయకులపేట, ఇసుక డొంక, ఆనకట్ట రోడ్డులోని మున్సిపల్ పాఠశాల, ఉర్దూ పాఠశాలను సందర్శించి తిక్కన పార్కులో మీడియాతో మాట్లాడారు. ఆయా పాఠశాలల్లోని ఆట స్థలాలను పరిశీలించి, అనువైన చోట షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్లే ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ సూచనలతో ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో ప్రతి తరగతికి ప్రత్యేక గది ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలో పార్కుల అభివృద్ధి, జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతుల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ప్రజల అవసరాలను నేరుగా వారి ద్వారానే తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా తాను ప్రాతినిద్యం వహిస్తున్న నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని అన్ని మున్సిపల్ పాఠశాలలను అన్ని పార్కులను సందర్శించామని ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. నెల్లూరులోని అన్ని మున్సిపల్ పాఠశాలలను ఆధునీకరించి రాష్ట్రంలోనే ది బెస్ట్‌గా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే జూన్‌లో పాఠశాలలు రీ ఓపెన్ చేసే నాటికి అభివృద్ది పనులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. అలాగే ప్రతి పార్కులో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా వచ్చే నెలలో నగరంలోని అసంపూర్తిగా మిగిలిపోయిన భూగర్భడ్రైనేజీ పనులు పున:ప్రారంభిస్తామన్నారు. దాదాపు 1200 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి చేస్తున్న భూగర్భ డ్రైనేజీ కనెక్షన్‌ను కేవలం ఒక రూపాయికే ప్రజలకు అందిస్తున్నామన్నారు. గతంలో కనెక్షన్ చార్జీ ఐదు వేలుగా ఉండేదని తమ ప్రభుత్వం కేవలం రూపాయికి అందిస్తున్నామన్నారు. నెల్లూరును దోమలు లేని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ఈ విధమైన అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. మంత్రి వెంట మున్సిపల్ కమీషనర్ సూర్యతేజ, ఇతర అధికారులు, స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ పిజిఆర్ఎస్‌లో మారని ఆపరేటర్ల వ్యవహార శైలి

- అర్జీదారులతో ఆపరేటర్లు వాగ్వాదం
- అవగాహన లేని ఆపరేటర్లతో పిజిఆర్ఎస్ ఆన్లైన్ సిస్టం




**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 24, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుండి వచ్చే అర్జీదారులు తమ సమస్యలు జిల్లా అధికారులకు చెప్పుకోవాలని వచ్చిన వాళ్ళకి, దురుసుగా ఇక్కడ చోటా అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని అర్జీదారులు వబోతున్నారు, అర్జీ రాయించుకోవాలని వెళ్లిన అధికారుల దగ్గరకు తమ సమస్యలు చెప్తుంటే ఇక్కడ రాసే అధికారులు తమ సహనాన్ని కోల్పోతున్నారని అర్జీదారులు తెలిపారు. అర్జీ రాసుకొని ఆన్లైన్ దగ్గరికి వెళితే అక్కడికి సిస్టంతో మొత్తం ఆరు కౌంటర్లు ఉండగా మొదటి కౌంటర్ దగ్గరికి అర్జీదారుడు వెళితే మీ సమస్య మాకు తెలియడం లేదు పక్క కౌంటర్‌కి వెళ్ళండి అని చెప్పి అక్కడికి పంపిస్తే రెండో కౌంటర్ వాళ్లు ఇక్కడ కాదు ఆరో కౌంటర్‌కి వెళ్ళండి అని తిప్పి తిప్పి మా సహనాన్ని పరీక్షిస్తున్నారని ఒక సమస్య తెలియని ఆపరేటర్లను పెట్టి మమ్మల్ని తిప్పుతున్నారని ఒకటవ కౌంటర్ ఆపరేటర్ మాతో వాగ్వాదానికి దిగాడని జిల్లా కలెక్టర్ తమకు న్యాయం చేస్తారని ఇక్కడికి వస్తే ఇక్కడ వీళ్ళ వ్యవహార శైలి కన్నీళ్లు పెట్టిస్తున్నాయని అర్జీదారులు తెలియజేశారు.

## ప్రజాసమస్యలను త్వరగా పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ కార్తీక్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 309 అర్జీలు



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 24 , ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వస్తున్న అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీతో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్‌డివో పిడి నాగరాజకుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కారించాలన్నారు.

- **అట్రాసిటీ బాధితులకు రాయితీలు త్వరగా ఇవ్వాలి:** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అట్రాసిటీకి గురైన బాధితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు త్వరగా మంజూరు చేయాలని ఆర్‌పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అట్రాసిటీకి గురైన ఎస్టీలు, షెడ్యూల్డ్ తెగల వారికి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, సంక్షేమ పథకాలు ఎలా తీసుకోవాలో కూడా తెలియని దయనీయ స్థితిలో వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకుని బాధితులకు అండగా నిలవాలని, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని విన్నవించారు.
- **ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 309 అర్జీలు** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 309 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 138, మున్సిపల్ శాఖకు సంబంధించి 33, సర్వేకు 30, పంచాయతీ రాజ్ శాఖకు 21, స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 9 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం



**అల్లూరు, మార్చి 24 ప్రభాతవార్త :** అల్లూరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయం 9వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రాజా స్వామి ఆచార సాంప్రదాయాల పాటిస్తూ ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు సాయంత్రం వేళ వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పొదుపులో అంతా మాయ

- గ్రూప్ లోన్‌లలో సిబ్బంది చేతివాటం..
- మండల సమాఖ్య అవినీతికి ఒకటి నుంచి నాలుగు అకౌంట్‌లు..
- లోన్‌ల అవినీతికి సీసీ, ఏపిఎంలు ప్రణాళికలు






**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 24, ప్రభాతవార్త** నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా సమాఖ్య కార్యాలయాలు అవినీతికి పరాకాష్టగా మారాయి. అందులో భాగంగా గతంలో రాపూరు మండలం ఎస్ సి /ఎస్‌టి సబ్ ప్లాన్, ఎస్‌జిఎస్‌హెచ్ లోన్‌లో భారీగా అవినీతి 2014 నుంచి 2019 వరకు అప్పటి గిరిజన అభివృద్ధి ప్రణాళిక సీసీ అప్పటి ఏపీఎంలు దాదాపు 1 కోటి 20 లక్షలు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ వారి సంభందించి నిధులు డ్రా చేసి అవినీతికి పాల్పడినట్లు రాపూరు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలం లోని ఒక్కో గ్రూప్ ఉన్నతి లోన్‌లకు వడ్డీ ఉండదు అయిన ఆయా గ్రూపు సభ్యుల నుంచి 30 నుంచి 40 వేలు వసులు చేసిన ఘనత వీరిది రాపూరు మండల మరియు గ్రామ సంఘభందలలో తీర్మానం కూడా చేసి వుండడం గమనార్హం. మండల సమాఖ్య నందు గల మండల సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు మూకుమ్మడిగా తీర్మానం చేసిన పై అధికారులు తెలిసిన తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. నిరుపేద కుటుంబంలో వెలుగు నిపేందుకు ఆర్థికంగా ఏదికేందుకు ప్రభుత్వం పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి బ్యాంక్‌ల ద్వారా లోన్ లు ఇప్పిస్తుంటే సీసీలు ఏపిఎంలకు వరంల మారుతుంది.. గతంలో టీడీపీ ప్రభుత్వంలో కలువాయి మండలం ఏపి ఎంగా పని చేసిన సుజీవన ధాన్యం కొనుగోలు కేంద్రం లలో గోతల దగ్గర నుంచి లారిల లోడ్‌ల దాకా 32 లక్షలు అవినీతికి పాల్పడితే అప్పటి కలెక్టర్ ఆ ఏపిఎం నీ సస్పెండ్ చేశారు. మరల రాజకీయంగా పలుకుబడితో 3 నెలలకే పోస్టింగ్ తెచ్చుకుంది. ఇప్పుడు కూడా రాపూరు మండలంలో అవినీతికి పాల్పడిన సీసీ కలువాయి మండలం దాచూరు క్లస్టర్‌లో పని చేస్తున్నాడు. కలువాయి మండలం పెరమకొండ, బ్రాహ్మణ పల్లి గ్రామల్లో హెచ్ డి మహిళా సమాఖ్య లోన్‌లు ఆ గ్రామ విఓఏకి తెలియకుండా అప్పటి ఇన్చార్జి ఏపిఎం పుల్లయ్య లక్ష గోల్ మాల్ చేసిన ఇప్పటికీ ఆ లెక్క ఏమైంది అని పెరమకొండ పొదుపు మహిళలు ఆరోపిస్తున్నారు. అప్పటి ఆ ఇన్చార్జి ప్రస్తుతం సొంత మండలంలో సీసీగా పనిచేస్తున్నాడు. ఇలాగే జిల్లా డిఆర్‌డిఎ కార్యాలయంలో పని మొన్నటి దాకా పని చేస్తున్న చిన్నయ్య పొదలకూరులో ఆయన భార్య పని చేసిన ప్లేస్ కే పోస్టింగ్ తెచ్చుకుని అక్కడ జరిగిన పొరపాట్లు బయటకు రాకుండా ఆ స్థానంలో పొదలకూరు ఏపీఎంగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఇలాగే ప్రస్తుతం డీ ఆర్‌డిఎలో విధులు నిర్వహిస్తున్న మరో ఏపిఎం మొన్నటి దాకా కలువాయిలో పని చేసి అక్కడ కూడా వి ఓ ఏ జీతాలు కలువాయి మండల సమాఖ్య అకౌంట్‌లో వేసి గోల్‌మల్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దక్కిలి మండలంలో ఈఏపి ఎం పని చేసిన సమయంలో 13 లక్షలు అవినీతి జరిగినట్టు కూడా ఆరోపణలు ఉంటే ఆడిట్ వారికి 3 లక్షలు ఇచ్చి మేనేజ్ చేసుకున్నారు అని అక్కడ వి ఓ ఏ లు ఆరోపించారు. ఇలా జిల్లాలో పని చేస్తున్న సీసీలు, ఏ పి ఎం లు కొంత మంది చేసే తప్పిదాలు అసలు నిజాయితీగా పని చేసే వారికి తిప్పలు తప్పడం లేదు. వెనుకబడిన తరగతుల మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సెర్ప్ అనేక లోన్‌లు డీ ఆర్‌డిఎ ద్వారా అందిస్తుంటే ఇక్కడ కంచే చెను మిస్సింది అన్నట్టుగా వెలుగు సిబ్బంది లోన్ కూడా బినామీలు పెట్టీ కాజేస్నేదుకు రెడీ అయ్యి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.ఇటీవల ఎఫ్ పి ఓ (ఫార్మర్ ప్రొద్యూ సర్ ఆర్గనైజేషన్) సీసీలు చేతివాటానికి సిద్ధమై చేజెర్ల ఏ పి ఎం సొంత మండలం కలువాయి లో తన సొంత గ్రామంలో తన పొలంలో కొరమేను చేపల పెంపకానికి రంగం సిద్ధం కోసం ప్రస్తుత కలువాయి ఏపిఎం, ఎఫ్ పిఒ సీసీ, చేజెర్ల ఏ పి ఎం ప్రణాళికలకు సిద్ధం చేస్తున్నారు అంతే అర్థం అవుతుంది అని కలువాయి మండల ప్రజలు గుస గుస లాడుతున్నారు. అసలు న్యూట్రిషన్ గార్డెన్ పేరుతో జిల్లాలో వెలుగు సిబ్బంది ఎంత ఎంత నగదు అవినీతి కి పాల్పడ్డారు అని లెక్కకు తీస్తే అసలు విషయాలు బయటకి వస్తాయని జిల్లా వాసులు అంటున్నారు.మొత్తానికి చివరికి గ్రామ సంఘ బంధ వివోఏ దగ్గర నుంచి జిల్లా స్థాయి డిఆర్డిఏ అధికారుల వరకు అవినీతికి అంతులేకుండా పోతుంది అయినవారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అన్నట్టు బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పించే విషయంలో ఆయా గ్రామ వివోఎ ల దగ్గర నుంచి సీసీ, ఏపిఎంల వరకు చేతివాటం ప్రదర్శిసున్నారు బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పించడంలో ఒక్కొక్క గ్రూపు వద్ద నుంచి మూడు నుంచి పది వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు వసూలు చేసిన అవినీతి సొమ్మును ఒక్కొక్కరు పంచుకుంటున్నారు.కలువాయి మండలం కుల్లురు వివో ఏ చేతివాటం ఒక ఉదాహరణ తాను చేస్తున్న అవినీతికి సంగబంధం లెక్కలు తీస్తే మరిన్ని అవినీతి లెక్కలు బయటకి వస్తాయి.ఆయా గ్రామ సంఘ బంధాల అకౌంట్లు జాబితా బయటకు తీస్తే మరింత సమాచారం బయటకు వస్తుందని ఆయా గ్రామ ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు ఈ విషయాలు ప్రజల్లోకి వెళితే వారి అవినీతి విషయాలు బయటకు వస్తున్నడంతో ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి బదిలీలు చేస్తున్నారే తప్ప రికవరీ చేయాల్సిన సొమ్ముపై దృష్టి సారించడం లేదు ఇటీవల రాపూరు మండలంలో పోస్టింగ్ కోసం లక్షల రూపాయలు డిఆర్డిఏ లో చేతులు మారాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో ఇక్కడ పనిచేస్తున్న వారి ఒక ఉన్నత అధికారి చేతివాటం ఎక్కువగా ఉందని విచారణ చేపడితే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనాలోన్లు తీసుకున్న ఆయా గ్రామ వివోఏల, సీసీల, ఏపీఎం లుజా బితా బయటకు తీయాల్సిన విషయంపై ఉన్నత అధికారులు దృష్టి సారించి ఆడిట్ ని పూర్తిస్థాయిలో జరిపించాలిసిందిగా జిల్లా ప్రజలు కోరుకుంటున్నా రు.వివో ఏ, సీసీ బంధువులు గ్రూప్‌ల లోన్‌లు ఎన్ని ఉన్నాయని బయటకు తీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇలానే డిఆర్డిఎ నందు కోర్టు వ్యవహారాలు చూస్తున అధికారి అంతా తాను అయ్యి వ్యవహరిస్తూ హైకోర్టు ఆశ్రయించిన వారిని ఫోన్‌లు చేసి బేధిరిస్తున్నట్లు తెలిసింది. జిల్లా లోని అన్ని అన్ని మండలాలకు ఒక్కొక్క ఎకౌంటు మండల సమైక్య మెయింటైన్ చేయాల్సి ఉండగా ఇప్పుడు నాలుగైదు అకౌంట్లు మెయింటైన్ చేస్తున్న ట్లు తెలిసింది వీటి మీద కూడా జిల్లా ఉన్నత అధికారులు దృష్టి పెట్టీ చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

## టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా 2025 ,-26 వర్షిక బడ్జెట్‌ను బోర్డు ప్రవేశపెట్టింది. గత ఏడాది 514174 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన టీటీడీ ఈ ఏడాదికి 5400 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిడం జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించడం, నూతన అంశాలపై చర్చించి తీర్మాణాలు చేసుకున్నారు. కోవూరు ఎమ్మెల్యే , టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు.

## ఫిర్యాదులు అందుకున్న అదనపు ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, మార్చ్ 24, ప్రభాతవార్త :** జిల్లా యస్. పి. జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 86 ఫిర్యాదులు వచ్చినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు , ఉమెన్ పిఎస్ డిఎస్పి సిహెచ్. రామారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా రిజిస్టర్ అవినీతి పై విచారణ చేపట్టాలి



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 24, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారి, జిల్లా రిజిస్టర్ అవినీతి పై విచారణ చేపట్టాలని కొండా వెంకయ్య, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్‌ఓ ఉదయ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో జిల్లా రిజిస్టర్ అయినా బాలంజనేయులు 30 కోట్ల ల్యాండ్ కి సంబంధించి సర్వే నంబర్ 312/4, నెల్లూరు బిట్ 2 ఏరియా , విస్తీర్ణం 1.10 సెంట్లు భూమి విషయంలో అవినీతిలో విచారణ ఎదుర్కున్నారు, దీనిపై 3 సబ్ రిజిస్టర్స్ సస్పెండ్ కూడా అయ్యారు. జిల్లా రిజిస్టర్ అయినా బాలాంజనేయులు ప్రభుత్వం ఒంగోలుకి ట్రాన్స్‌ఫర్ చేశారు. దీనిపై అప్పటి డీఐజిని ఆర్ టీ ఐ ద్వారా సమాచారం అడగటం జరిగింది, దీనికి రిజిస్టర్ శాఖ ఈ విషయం కోర్టు కేసులో ఉందని, సమాచారం బయటకు ఇవ్వమని చెప్పారు. కాని ఒంగోలు లో బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రస్తుతం నెల్లూరు జిల్లాకి కూడా విధులు నిర్వార్థిస్తున్నారు. గతంలో అవినీతి ఆరోపణలు ఎదురుకున్న ఈ అధికారికి ఈ జిల్లా బాధ్యతలు మరలా అప్పగించటం ఎన్నో అనుమానాలకు దారి తీస్తుంది. గతంలో ఈ అధికారి ల్యాండ్ కు సంబంధించిన విషయాలలో చాలా ఆరోపణలు ఎదురుకుంటున్నాడు. దీనిపై కలెక్టర్, రిజిస్ట్రేషన్ డీ జి ఐ సమగ్ర విచారణ చేపట్టవలసిందిగా కోరారు.

# దేశ అభివృద్ధిలో యువత పాత్ర చాలా అవసరం

## -సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి






**వెంకటాచలం,మార్చి 24,ప్రభాతవార్త:** దేశ అభివృద్ధి లో యువత పాత్ర చాలా కీలకం అని దేశ అభివృద్ధి కోసం యువత పాటు పడాలని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.విక్రమసింహపురి విశ్వ విద్యాలయంలో జిల్లా స్థాయి వికసితభారత్ యూత్ పార్లమెంట్ ఉపకులపతి అల్లం శ్రీనివాస రావు,రిజిస్టర్ సునీత తో కలిసి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి యూత్ పార్లమెంట్‌ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్తుకు పునాదులు అని దేశాభివృద్ధిలో వారి పాత్ర ఎంతో ఉందని కనుక ప్రతి ఒక్కరు కూడా దేశ భవిష్యత్తు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు తోడ్పడతాయని అన్నారు.ఇదే సందర్భంలో, దేశ పురోగతికి యువత శ్రమ అతి ముఖ్యమైనదని, ఈ తరహా సమావేశాలు వారి ఆలోచనలను మేలుకొలుపుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు రోజుల పాటు జరిగే యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి ప్రకాశం,నెల్లూరు,చిత్తూరు జిల్లా నుంచి 70 మంది విద్యార్థులు పాల్గొని యూత్ పార్లమెంట్ పై మాట్లాడనున్నారు ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ కే సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ గారు సభాదక్షయాత వహించగా ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ శంకర్ అల్లం వందన సమర్పణ చేశారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డా. బి వి. సుబ్బారెడ్డి, డాక్టర్ కోట సునీల్ కుమార్, ఆచార్య జి విజయానంద్ కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

- **ట్రాక్టర్ల పంపిణీ** వెంకటాచలం మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అందజేశారు.గ్రామ పంచాయతీలో ఉన్న చెత్తను తరలించి చెత్త నుండి సంపద కేంద్రాలకు వర్మి కంపోస్టుగా తయారుచేయనట్లు తెలిపారు.చెత్త పన్నును రద్దు చేయడం జరిగిందన్నారు.
- **ఇఫ్తార్ విందులో పాల్గొన్న సోమిరెడ్డి** కస్మూరు మస్తన్ వల్లి దర్గ లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రయంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దర్గాలో ఎమ్ముల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ప్రత్యేక పాత్రను నిర్వహించి శాలువాలతో సన్మానించారు.
- **అయప్ప స్వామి దేవాలయంలో పూజలు** మండల పరిధిలోని పుంజులూరుపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాపూరు రాథ కృష్ణనాయుడు గొమ్మి సురేంద్ర లగుసాని వెంకయ్య మండల మోహన్ దాసి చక్రదర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అవగాహనే వ్యాధి నివారణకు మొదటి మెట్టు



**ఆత్మకూరు, మార్చి24, ప్రభాతవార్త:** ప్రపంచ క్షయవ్యాధి నివారణా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో వివిధ కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు డాక్టర్ బాలాజీ ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై అవగాహనా సదస్సును నిర్వహించారు. మొదటగా ఆత్మకూరు పట్టణంలోని ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి జిల్లా వైద్యశాల వరకు ర్యాలీ నిర్వహించారు.సోమశిల రోడ్డు సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి క్షయవ్యాధి నివారణకు జాగ్రత్త తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వ జిల్లా వైద్యశాలలోక్షయవ్యాధిపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బాలాజీ అధ్యక్షత వహిస్తూ వైద్యశాలలో వైద్యులు, వైద్య సిబ్బందితో అవగాహనా సూచనలు చేశారు. జిల్లా వైద్యశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి హాస్పటల్ ఇన్‌చార్జ్ సూపర్నెంట్ మునికృష్ణ, ఆర్‌ఎంఓ ఉషా సుందరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.క్షయవ్యాధిపై అవగాహన, పలు జాగ్రత్తలు, వ్యాధి నివారణకు సూచనలు, నివారణకు వాడాల్సిన మందుల గురించి సూచిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఓ శ్రీనివాసులురెడ్డి, నర్సింగ్ సూపర్నెంట్ కృష్ణకుమారి, యునాని వైద్యులు డాక్టర్ అబ్దుల్ రజాక్, గైనకాలజిస్ట్ డాక్టర్ కిరణ్, డాక్టర్ దత్తు ప్రసాద్, డాక్టర్ సాలేహా, టిబి సూపర్‌వైజర్లు సుధాకర్, వెంకటేశ్వర్లు, లాబ్ టెక్నీషియన్ శుభహాన్, పలమనాలజీ పిజి స్టూడెంట్స్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ జస్వని, డాక్టర్ గణేష్, జిల్లా వైద్యశాలకు అనుబంధంగా ఉన్న అన్ని మండలాల వైద్యశాలల డాక్టర్లు, వైద్యసిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ వద్ద తప్పిన పెనుప్రమాదం

**మర్రిపాడు, మార్చి24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడులోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద పెను ప్రమాదం తప్పింది. చెన్నై నుండి ఢిల్లీకి ఇండియన్ ఆయిల్ కెంపెనీకి చెందిన యంత్రాలను తీసుకెళుతున్న లారీలకు విద్యుత్ స్థంభాలకు ఏర్పాటు చేసి ఉన్న కేబుల్ వైర్లు తగలడంతో ఓ విద్యుత్ స్థంభం జాతీయరహదారిపై పడింది. గమనించిన లారీ డ్రైవర్ లారీని పక్కనే నిలిపివేశాడు. విద్యుత్ స్థంభం విరిగి పడిన సమయంలో రోడ్డుపై వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న మర్రిపాడు విద్యుత్‌శాఖ సిబ్బంది రోడ్డుపై ఉన్న విద్యుత్ స్థంభాన్ని స్థానికుల సహాయంతో పక్కకు తొలగించారు.

## షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు చట్టప్రకారం వేతనాలు చెల్లించాలి



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** జిల్లాలోని కోవూరు , పొదలకూరు షుగర్ ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులకు చట్ట ప్రకారం బకాయిలు , వేతనాలు చెల్లిం చేలా తక్షణమే చర్యలు తీసుకో వాలని బీజేపీ నేతలు సోమవారం లేబర్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ గౌస్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేత ఎం. రమేష్ మాట్లాడుతూ పొదలకూరు షుగర్ ఫ్యాక్టరీని చట్ట వ్యతిరేకంగా యాజమాన్యం 2019లో మూసేస్తే 425 మంది కార్మికులు వీధిన పడ్డారన్నారు. అందులో 120 మంది కార్మికులు లేబర్ కోర్టును ఆశ్రయించి 4 కోట్లు బకాయిలు చెల్లించమని ఆదేశాలు పొందారన్నారు. అయితే గత ఐదు సంవత్సరాలుగా షుగర్ ప్యాక్టరీ యాజమాన్యం లేబర్ కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూనే ఉందన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ అమలు చేయడంలో రాజకీయ ఒత్తిడిలకు లొంగి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో 1600 మంది కార్మికులు పనిచేశారని, మూడు సంవత్సరాల క్రితం రాష్ట్రంలోని షుగర్ ప్యాక్టరీలకు 108 కోట్లను కేటాయించగా.. కేవలం ఫ్యాక్టరీ కార్మికులకు రావాల్సిన 23 కోట్ల బకాయిలను ఆనాటి పాలకులు ఆ నిధులను మళ్లించుకున్నారన్నారు. జిల్లాలో వందలాది కుటుంబాలు ఈ వేతనాల కోసం ఎదురుచూసి అనేకమంది మరణించడం, వృద్ధాప్యం కావడంతో ఏ పని చేయలేక ఆర్థిక సమస్యల్లో కుటుంబాలు అల్లాడుతున్నాయన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు రఘురామయ్య, సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

## పీజీఆర్‌ఎస్ ఫిర్యాదును పరిశీలించిన ఈవోపీఆర్డీ



కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాబడిందని ఆ ప్రాంతానికి చెందిన ఎం. సుబ్బయ్య పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల సూచనల మేరకు ఈవోపీఆర్డీ శ్రీనివాసులు సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ స్థలం ప్రభుత్వానిదే అని ఇందులో అక్రమంగా గ్రావెల్ తోలినట్లు ఈ సందర్భంగా అధికారులు గుర్తించారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## నీటి శుద్ధ యంత్రాలు అందజేత



**వింజమూరు, మార్చి24, ప్రభాత వార్త :** వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలకు నీటి శుద్ధ యంత్రాలను, వాటర్ క్యాన్లను సోమవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి పద్మజాకుమారి అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. ఈసందర్భంగా సీడీపీఓ పద్మజాకుమారి మాట్లాడుతూ సక్షం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 సమీకృత పోషకాహార కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు పరిధిలోని 17 మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్ ప్యూరిఫైడ్ యంత్రాలు వాటర్ క్యాన్ అందించడం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు శుభ్రతమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సక్షం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 అనేది సమీకృత పోషకాహార మద్దతు కార్యక్రమం అన్నారు. పిల్లలు కౌమర దశలో ఉన్న బాలికలు గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల్లో పోషకాహారం లోపం గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించడం జరుగుతుందన్నారు. మహిళ, శిశు అభివృద్ధి లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని సిబ్బంది పని చేయాలన్నారు. సమయపాలన పాటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు షకీలా, శ్రీదేవి, సుజాత, హైమావతి, విజయలక్ష్మీ, కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంటు నారాయణమ్మ, డీఈఓ సుధాకర్, బీపీసీ సురేష్, శారద, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్ కాలువ పనులు ఆపితే ఒప్పుకోమని నిరసన

**దగదర్తి, మార్చి 24, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన డీఆర్ ఛానల్ కాలువ పనులు ఆపితే ఒప్పుకోమని 12 గ్రామాల ప్రజలు డీఆర్ ఛానల్ వద్ద నిరసన చేపట్టారు. కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి మంచి చేయాలని చూస్తుంటే కొంత మంది అడ్డుపడుతున్నారని కాలువ పని పూర్తి చేస్తే 20 గ్రామాల రైతులకు నీరు అందుతుందని డిఆర్ ఛానల్ నుంచి డీఎంఛానల్ దాకా నీరు వస్తే 20 గ్రామాల రైతులు రెండు క్రాపులు పండుతాయని ఇప్పటి వరకు దగదర్తి గ్రామ రైతులకు తప్పితే మిగతా గ్రామాలకు రెండో క్రాప్ట్ లేదని నీరు ఉన్నా కూడా ఉపయోగపడకుండా వృధాగా నీరు పోతుందని డియర్ కాలువ పనులు పూర్తి చేస్తే 20 గ్రామాల ప్రజలకు రెండో క్రాప్ట్ పండుతుందని రైతులు చెబుతున్నారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎవరు అడ్డుపడ్డ కాలువ పనులు ఆపేది లేదని కాలువ పనులు పూర్తి చేస్తానని రైతులకు చెప్పారని చెబుతున్నారు. పెద్ద సంఖ్యలో 12 గ్రామాల రైతులు ఉన్నారు.

## అదుపుతప్పి వాహనం బోల్తా

**వరికుంటపాడు ,మార్చి 24, ప్రభాతవార్త :** అరటిపండు లోడుతో వెళ్తున్న వాహనం టైరు బరస్ట్ కావడంతో అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పోరుమామిళ్ల నుండి కందుకూరుకు అరటి పండ్లు లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం మండల ంలోని భోగివారిపల్లి, రామాపురం మధ్య జాతీయ రహదారిపై టైర్ బరస్ట్ కావడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు.



## పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించిన బాలిక



కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళి గ్రామానికి చెందిన కె. గీత అనే బాలిక తమ తల్లి దండ్రులు బంధువుల ఇంటికి గానీ, స్నేహితుల ఇంటికి గానీ వెళ్లనివ్వకుండా కట్టడి చేసి గృహ నిర్బంధం చేశారు. ఈ మేరకు సోమవారం ఆ బాలిక కోవూరు పోలీస్‌స్టేషన్ ఆశ్రయించింది. ఈ సందర్భంగా ట్రైనీ డీఎస్పీ శివప్రియ, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు ఆ బాలికకు కౌన్సిలింగ్ చేసినా తాను మాత్రం ఇంట్లో ఉండనని తేల్చి చెప్పింది. ఈ మేరకు కె. గీత అనే బాలికను నెల్లూరులో ఉన్న బాలల సదన్‌కు తరలించేలా పోలీసు అధికారులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్నలక్ష్మి చర్యలు చేపట్టారు. అనంతరం బాలికను నెల్లూరులో ఉన్న బాలల సదన్‌కు తీసుకెళ్లారు.

## క్షయవ్యాధి నివారణకు సమిష్టగా కృషి చేయండి



**సీతారామపురం మార్చి 24 ప్రభాతవార్త :** సీతారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సోమవారం క్షయ వ్యాధి నివారణకు అందరు సమిష్టిగా కృషి చేయాలని డాక్టర్ ఎ.స్వప్న సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతు ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్బంగా ర్యాలీ ని నిర్వహించారు. తీవ్రమైన జ్వరం దగ్గుతో వారం రోజుల కన్నా ఎక్కువ రోజులు రోగులు బాధపడితే వెంటనే అన్ని రకాల పరిక్షలు చేయిం చాలని అందుకొరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని ల్యాబ్ నందు పరికరాలు అందుబాటులో ఉంచా మన్నారు. క్షయవ్యాధి పూర్తిగా లేకుండా చేయడానికి అన్ని రకాల సేవలు అందించడానికి వైద్యసిబ్బంది ఉన్నారని తెలిపారు. ఈ వ్యాదితో బాధపడుతున్న వారు దగ్గినప్పుడు,తుమ్మిన్నప్పుడు వచ్చే తుంపర్ల ద్వారా సూక్ష్మ క్రిములు గాలిలో చేరి ఆరోగ్య వంతులకు వ్యాధి కలుగ చేస్తాయని అన్నారు.దగ్గినప్పుడు గల్ల పడడం ఒక్కొక్క సారి గల్లలో రక్తం పడడం,రోజు సాయింత్రం జ్వరం రావడం చాతిలో నొప్పి ,బరువు తగ్గడం,ఆకాలం మందగించడం,ఆయాసం ఉండడం వంటివి ఈ వ్యాధి లక్షణాలు అని తెలిపారు. ఈలక్షణాలు కలవారు ఆరోగ్యకేంద్రకి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.అనంతరం టిబి డే సందర్భంగా సీతారామపురం పిహెచ్‌సినందు ఉత్తమ సేవలు అందించిన ఎంపిహెచ్ఇఓ మజీద్, ఎఎంఎం సుహాసిని, ఎంఎల్‌హెచ్ టిఓ వెంకటేశ్వర్లుకు మెడికల్ ఆఫీసర్లు అవార్డులు అందజేశారు.

## మైపాడు గ్రామంలో చోరీ



**ఇందుకూరుపేట, మార్చి 24, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామంలో సోమవారం ఉదయం 6, 7 గంటలకు మధ్య తన ఇంట్లో దాచుకున్న రూ. లక్షకు పైగా ఉన్న సొమ్ము చోరీకి గురైనట్లు బాధితులు ఇందుకూరుపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు తాను పైకం లెక్కపెట్టుకొని ఇంట్లో దాచి బయటకు వెళ్లినట్లు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల సమయంలో డబ్బు కోసం వెతుకగా కనిపించలేదని తెలిపారు. అందరం ఇంట్లో ఉండగానే డబ్బు మాయం కావడం అర్థంకావడం లేదని బాధితుడు పేర్కొన్నారు. పోలీసులు దర్యాప్తు చేసి చోరీకి కారణం అయిన వారిపై చర్యలు తీసుకొని పోగొట్టుకున్న సొమ్మును ఇప్పించాలని మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

## క్షయవ్యాది పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– విశ్రాంత డీఎం అండ్ హెచ్ఓ మాశిలామణి**



**వింజమూరు, మార్చి 24, ప్రభాతవార్త :** విపరీతమైన దగ్గు ఛాతిలో నొప్పి, తలనొప్పి, నీరసం, జ్వరం అలసట ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, రాత్రి వేళ చెమట పట్టడం లక్షణాలు కనిపించినట్లయితే రోగి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని నిర్లక్ష్యం చేసినట్లయితే ఆ వ్యాధి ప్రాణాంతకం అవుతుందని విశ్రాంత డీఎం అండ్ హెచ్ఓ కే.మాశిలామణి తెలిపారు. సోమవారం జాతీయ క్షయ వ్యాధి నియంత్రణ దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక మాశిలామణి వైద్యశాలలో రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు వారాల కంటే ఎక్కువగా దగ్గు వస్తూ ఉంటే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలలో కల్లె పరీక్షతో పాటు మరికొన్ని పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం క్షయ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తోందని అన్నారు. చెడు అలవాట్ల కారణంగా ఈ వ్యాధి మరింత విజృంభిస్తుందని అన్నారు. వ్యాధిగ్రస్తులు తుంపర్ల కారణంగా కొందరు ఆరోగ్యవంతులకు కూడా ఈ వ్యాధి సంక్రమించే అవకాశం ఉందన్నారు. ఈవ్యాధి వల్ల అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. సకాలంలో వ్యాధిని గుర్తించి తగిన చికిత్స పొంది ప్రాణాపాయం నుండి తిప్పించుకోవచ్చని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయు వ్యాధి నివారణకు మందులను కూడా ఉచితంగా అందిస్తుందన్నారు. వ్యాధి గ్రస్తులు మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. వెన్నుముక మెదడు త్వరలో పై గర్భసంచి ఎముకలు, కీళ్ళపై క్షయ వ్యాధి వ్యాపిస్తే ప్రాణాలపై ఆశా వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కనుక ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించి వ్యాధి భారీ నుండి ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, సిబ్బంది మల్లిఖార్జున, కీర్తన, ప్రేమలీల, శాలిని, దీన, సుజిత్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఐదుగురి అరెస్ట్

**నెల్లూరు క్రైమ్, మార్చి 24, ప్రభాతవార్త :** కుటుంబ సభ్యులపై అత్యాయత్నానికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో ఐదుగురు వ్యక్తులను చిన్న బజారు పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. చిన్న బజార్ సీఐ సిహెచ్ కోటేశ్వరరావు తెలిపిన సమాచారం మేరకు... స్థానిక రావూరి వారి వీధిలోని దిలీప్ కుమార్ జైన్ తనతోపాటు తమ కుటుంబ సభ్యులపై తన తమ్ముడు హితేష్ కుమార్ జైన్ తన స్నేహితులతో కలిసి దాడికి దిగడంతో పాటు, తన లైసెన్స్ రివాల్వర్ తో బీభత్సం సృష్టించాడని ఆదివారం చిన్న బజార్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న చిన్న బజార్ పోలీసులు ప్రధాన నిందితుడు హితేష్ కుమార్ జైన్ తో పాటు అతనికి సహకరించిన పచ్చ వంశీ, రాళ్లపల్లి భరత్, చేవూరి రాజశేఖర్ రెడ్డి, శేఖర్ సందీప్ అలియాస్ చింటూ, తన్నీరు కిషోర్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులను కోర్టులు హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సిఐ కోటేశ్వరరావు తెలిపారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు అభినందనలు




**ఉదయగిరి, మార్చి24 ,ప్రభాతవార్త :** జాతీయ క్షయ వ్యాధి దినోత్సవంలో భాగంగా గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం.శివ కల్పన, హెల్త్ ఎడ్యుకేటర్ కలసపాటి వెంకట సుబ్బయ్య, ఆరోగ్యసహాయకులు కండెల శ్రీనివాసులు, ఏఎన్‌ఎం, ఎన్.సుప్రజ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన జాతీయ క్షయ వ్యాధి దినోత్సవంలో భాగంగా క్షయ వ్యాది నిర్మూలనలో భాగంగా విధులు పట్ల అంకితభావంతో పని చేసినందుకు గాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత, జిల్లా క్షయ కుష్టు ఎయిడ్స్ నియంత్రణ అధికారి షేక్ ఖాదర్ వలి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సిబ్బంది ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాగరంలో చలివేంద్రం ఏర్పాటు



**అనంతసాగరం, మార్చి24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఐటి శాఖ , భారీ పరిశ్రమలశాఖామంత్రి స్వర్గీయ మేకపాటి గౌతంరెడ్డి జ్ఞాపకార్థం నెల్లూరు జిల్లా వైసిపి యాక్టి విటీ సెక్రటరీ బట్రెడ్డి జనార్ధనరెడ్డి ఆధ్వర్యంలో మాజీ జడ్పీటిసి స్వర్గీయ బుట్టి కృష్ణారెడ్డి బస్టాండ్‌లో సోమ వారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాపిశెట్టి నర్సింహులు రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్‌నాయబ్, మండల ప్రజా పరిషత్ కోఆర్డినేటర్ కరిముద్దీన్, వైకాపానాయకులు రాజగోపాల్‌రెడ్డి , వడ్లపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు




**మనుబోలు మార్చి 24 ప్రభాతవార్త :** మనుబోలులోని స్దానిక బిసి కాలనీకి వెళ్ళే మార్గంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై సోమవారం రాత్రి మనుబోలు పోలీసులు తనీఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. వాహనాలు నడిపే వారికి మద్యం శాతాన్ని పరిక్షించారు.

## పెనుగొండక్షేత్ర పీఠాధిపతిచే శ్రీ శ్రీనివాస కళ్యాణం



**కావలి, మార్చి24 ప్రభాతవార్త :** పెనుగొండక్షేత్రం పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) స్వామిజి ఆధ్వర్యంలో కావలి బృందావనంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్స వం సోమవారం రాత్రి ఎంతో వైభవంగా జరిగి ంది. కావలి ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో ఈ కళ్యాణమహోత్సవం జరిగింది. పెనుగొండ పీఠాధిపతి స్వామిజి తిరుమల తిరుపతి పాదయాత్రచేస్తూ మార్గమధ్యంలోని కావలికి చేరారు. కావలి ఉత్తరశివారునుంచి స్వామివారికి కావలి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అక్కడినుండి కావలి పట్టణ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలోని ఉమామహేశ్వరసహిత ఆలయంలో పీఠాధిపతి పూజలు నిర్వహించారు. అక్కడినుండి వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. పాదయాత్రగా బృందావనం హౌసింగ్‌కాలనీకి చేరారు. కావలి మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ సారధ్యంలో స్వామివారికి స్వాగత సత్కారకార్యక్రమాలు జరిగాయి. బృందావనంలో నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణమహోత్సవంలో భక్తులు, ప్రజలు పాల్గొని తరించారు. బాణాసంచా శబ్దాలమద్య, మేళతాళాలతో పీఠాధిపతికి స్వాగతం పలికారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు పాసు పుస్తకాలు మంజూరు చేయండి



**చేజర్ల మార్చి 24 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని ఏటూరు గ్రామంలో గతంలో రీ సర్వే పూర్తి చేశారని అయితే ఇప్పటి వరకు రైతుకు నూతన పాసు పుస్తకాలు మంజూరు చేయలేదని వెంటనే పాసుపుస్తకాలు రైతులకు మంజూరు చేయాలని సోమవారం చేజర్ల పరిష్కార వేదికలో తహసిల్దారు బి .మురళీకి ఏటూరు గ్రామానికి చెందిన వైకాపా పార్టీ సీనియర్ నాయకుడు ఉగ్గుమూరి రఘురామిరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవినతిలో రీ సర్వే పూర్తయి చాలా రోజులు గడస్తున్నా ఇప్పటి వరకు రైతులకు నూతన పాస్ పుస్తకాలు అందజేయలేదని తెలిపారు. పాసు పుస్తకాలు రైతులకు మంజూరు చేయకపోవడం వల్ల బ్యాంకు రుణాలు సక్రమంగా రైతులకు అందడంలేదని తెలియజేశారు. సన్న చిన్న కారు రైతులు పాసుపుస్తకాలు లేకపోవడం వలన ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. వెంటనే మండల జిల్లా అధికారులు స్పందించి రీ సర్వే పూర్తయిన గ్రామాల రైతులకు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని విన్నవించుకున్నారు.

## ఊటుకూరులో దళితుల భూములను ఆక్రమించిన వారిని వెంటనే తొలగించాలి



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 24, ప్రభాతవార్త :** ఊటుకూరులో దళితుల భూములను ఆక్రమించిన వారిని వెంటనే తొలగించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసారు. చట్టపర చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ తెలియచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ 2018లో విడవలూరు మండలం ఊటుకూరు గ్రామంలో ఎస్‌సి కార్పొరేషన్ వారు భూమి కొనుగోలు పథకం ద్వారా సర్వే నంబర్ 1288 నుండి 1294 వరకు 90 ఎకరాల 96సెంట్లు ఇచ్చారని తెలిపారు. రెవెన్యూ అధికారులు లబ్దిదారులకు స్వాధీనం చేయక పోవడం జరిగిందని తెలియచేసారు. స్థానిక తహశీల్దార్ చంద్రశేఖర్ 2వ సారి కూడా పోస్టింగ్ వేయించుకొని భూములను దళితులకు దక్కనీయకుండా చేస్తున్నారని తెలియచేసారు. 50 ఎకరాలు భూకబ్జాదారులు ఆక్రమించుకొని పంటలు పండిరచుకుంటున్నారని తెలిపారు. అయినా సరే తహశీల్దార్ ఏమి అనడం లేదని తెలిపారు. అద్దంకి కార్తీక్, పి పాపయ్య మాట్లడతూ కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకరించినప్పటికి రెవెన్యూ అధికారులు సహకరించడం లేదన్నారు. దాదాపు 8 కోట్ల రూపాయిల భూములు 8 సంవత్సరాలనుండి సాగుబడి చేసుకొని లబ్ధిపొందుతున్నారని తెలిపారు. తక్షణం కలెక్టర్ జోక్యం చేసుకొని హద్దులు చూపించి సర్వే చేసి కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన భూములను చూపించాలని కోరామని తెలిపారు. కలెక్టర్ తప్పకుండా సాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కొండయ్య, ఇమ్మానియల్, శివాజి, జెడ్డా వాసు, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలి



**పొదలకూరు, మార్చి 24, ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాగార్జున ఇంగ్లీషు స్కూల్ చీఫ్ అడ్వైజర్ అన్నం సుబ్బారావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేకంగా శనివారం పొదలకూరు పట్టణంలోని నాగార్జున ఇంగ్లీషు మీడియం స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో నెల్లూరుకి చెందిన సోషల్ అవేర్నెస్ అండ్ డెవలప్మెంట్ ఏజెన్సీ (సదా) ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువశక్తి కీలక పాత్ర పోషిస్తు ందని, అయితే మాదకద్రవ్యాల వినియోగం వలన ఆ యువశక్తిలో కొంత నిర్వీర్యం కావడం బాధాకర మన్నారు. డ్రగ్స్ మాయలో పడి యువత వారి శక్తియుక్తులను వృధా చేసుకోవద్దని సూచించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల వాడకం గ్రామ స్థాయిలో సైతం ఉండడం విచారకరమని, గంజాయి సాగు చేసే వారిని గుర్తించి అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలు వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని సూచించారు. అన్ని విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల ద్వారా మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సదా స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.నౌరాజ్, రీసోర్సు పర్సన్ ఎ.చంద్రశేఖర్, టీచర్స్ పాల్గొన్నారు.

## అల్లూర్తిలో ముందస్తు రంజాన్ వేడుకలు
## ఆల్లూర్తి ఉప సర్పంచ్ ఖాదర్ బాషా



**పొదలకూరు, మార్చి 24, ప్రభాతవార్త :** మండలంలోని ఆల్లూర్తి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ఖాదర్ బాషా రంజాన్ పండుగను పురస్కరించుకుని ముందస్తుగా పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు రెండు పండుగలు ముఖ్యమన్నారు. ఒకటి బక్రీద్, మరొకటి రంజాన్, బక్రీద్ త్యాగానికి ప్రతీక కాగా, రంజాన్ దాన ధర్మాలకు ప్రతీక అన్నారు. కావున రంజాన్ పండుగను పురస్కరించుకుని వారం ముందుగానే తమ గ్రామంలో పేదలకు బట్టలు పంపిణీ (జకాత్) చేశామన్నారు. అలాగే పండుగ రోజు బిర్యానీ పొట్లాలతో పాటు, మిఠాయిలు పంచుతామన్నారు. గ్రామంలో సుమారు వంద మంది పేదలకు బట్టలు పంచినట్టు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని గత పదేళ్ల నుంచి తూచా తప్పకుండా చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా కుటుంబ సభ్యులు, మస్జీద్ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కావలిలో జాతీయ టెన్నిస్ టోర్నమెంట్ విజేతలు వీరే



**కావలిరూరల్, మార్చి24 ప్రభాతవార్త :** కావలిపట్టణ అఫిషియల్‌క్లబ్‌నందు కావలి టెన్నిస్ టోర్నమెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సిఎల్ఎన్ రెడ్డి, సృజనమ్మ ట్రస్ట్ సహకారంతో జాతీయ డబుల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఒరిస్సా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి అత్యధిక టీమ్‌లు పాల్గొన్నాయి. ఫైనల్స్‌లో హోరాహోరీగా తలపడ్డారు. ఈ టోర్నమెంట్‌లో 30ప్లస్‌నందు కావలి పట్టణానికి చెందిన మాజ్, భూపాల్‌లు విన్నర్స్‌గా నిలిచారు. హైదరాబాద్‌కు చెందిన అశోక్‌రెడ్డి, దస్తగిరిలు రన్నర్స్‌గా నిలిచారు. 40ప్లస్‌నందు కావలి పట్టణానికి చెందిన సిరి, కృష్ణారెడ్డిలు విన్నర్స్‌గా నిలిచారు. విజయవాడకు చెందిన రాజేంద్ర, సంపత్‌లు రన్నర్స్‌గా నిలిచారు. 50ప్లస్‌లో కావలి పట్టణానికి చెందిన వంశీమోహన్, కృష్ణప్రసాద్‌లు విన్నర్‌లుగా నిలిచారు. కాళహస్తికి చెందిన బాబురాజ్, దుండిలు రన్నర్స్‌గా నిలిచారు. 60ప్లస్‌నందు కావలి పట్టణానికి చెందిన సలీం, శంకర్‌లు విన్నర్స్‌గా నిలిచారు. రన్నర్స్‌గా ఎస్ఎస్.రాథ్, పాల్‌చంద్‌లు నిలిచారు. 70ప్లస్‌నందు నెల్లూరుకు చెందిన డాక్టర్ సుధాకర్‌రావు, ఎఆర్ రావులు విన్నర్స్‌గా నిలిచారు. కాళహస్తికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్‌రెడ్డిలు రన్నర్స్‌గా నిలిచారు. విజేతలైన వారికి ఆదివారం రాత్రి హైదరాబాద్ జివికె గ్రూప్ అడ్వైజర్ ఆదిశేషారెడ్డి, రిటైర్డ్ ఎఎస్‌పి నాగేశ్వరరావు, శ్రీ కాళహస్తికి చెందిన చంద్రశేఖర్‌రావులు ముఖ్యఅతిధులుగా పాల్గొని ట్రోఫీలు, నగదు బహుమతులు అందచేసి మాట్లాడారు. కావలి పట్టణంలో జాతీయస్థాయిలో ఇన్ని విభాగాల్లో టోర్నమెంట్‌ను ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహించాలని కోరారు. టోర్నమెంట్‌ను ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెన్నిస్ టోర్నమెంట్ నిర్వాహకులు అనుమాలశెట్టి రామకృష్ణ, వంశీమోహన్, కృష్ణమోహన్, జవహర్‌భారతి డిగ్రీకళాశాల ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, జగదీష్, మణికంత, సిరి, రమణయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ముప్పు

**– మత్స్య కళాశాల అసోసియేట్ డి. బాలసుబ్రమణ్యం**




**ముత్తుకూరు, మార్చి 24, ప్రభాతవార్త :** ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ముప్పు అని మత్స్య కళాశాల అసోసియేట్ డి. బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. సోమవారం మల్లూరు గ్రామంలో మత్స్య కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 32 మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా వారం రోజులు సేవలను అందజేస్తున్నారు. మొదటి రోజు జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మత్స్య కళాశాల అసోసియేట్ డి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మల్లూరు గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామ ప్రజలందర యువత సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్లాస్టిక్ ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలను విరంచారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డా. ఎస్. చందన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. డా. కె. మాధి మత్స్య రంగం, కళాశాల ప్రాముఖ్యతను గురించి క్లుప్లంగా వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టన్షన్ మాధవన్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేసారు. టిడిపి నాయకులు మల్లికార్జున యాదవ్ క్యాంపు నిర్వహించడానికి అవసరమైన స్థలాన్ని, అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ్ కుమార్, సాయికృష్ణ, రాంబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా. కె. త్రివేణి, శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ గురైన బాధితులకు ప్రభుత్వం రాయితీలు
## ఇవ్వాలి ఆర్‌పీఐ పార్టీ మాబు



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 24, ప్రభాతవార్త :** అట్రాసిటీకి గురి అయిన బాధితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు త్వరగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్ పి ఐ పార్టీ జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన ఆర్‌పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్కే మాబు వివరాల్లోకెళ్తే అట్రాసిటీకి గురి అయిన బాధితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు త్వరగా ఇవ్వాలని ఆర్ పి ఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అట్రాసిటీకి గురి అయిన బాధితులకు ఇంతవరకు రాయితీలు ఇవ్వకపోవడం చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అట్రాసిటీకి గురి అయిన బాధితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు త్వరగా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అట్రాసిటీకి గురైన ఎస్టీలు షెడ్యూల్ ట్రైబ్స్‌కు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు మరియు రాయితీలు ఎలా తీసుకోవాలో కూడా తెలియని నిచ్ చాయా స్థితిలో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకొని అట్రాసిటీకి గురైన సంబంధిత బాధితులను గుర్తించి ప్రభుత్వం చొరవ తీసుకుని బాధితులకు రాయితీలు త్వరగా ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆరికొండ సురేష్, ఎస్సీ ఎస్టీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కూరపాటి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల మధుసూదన్, నిమ్మల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ధాన్యం రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్‌లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే పుట్టికి 1500 నుంచి 2000 రూపాయలు తగినగంచడమే కాకుండా తూకంలో సైతం పుట్టికి 100 కేజీలు అధికంగా తీసుకుంటున్నారని, రైతు సంఘం జిల్లా నాయకులు తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం వారు శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డితో ఈ విషయం ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నేతలు మాట్లాడుతూ తక్కువ ధరకు ఎక్కువ తూకంతో రైతులు ధాన్యాన్ని అమ్ముకునే పరిస్థితి ఈ జిల్లాలో ఏర్పడిందన్నారు. మొత్తం మీద ప్రభుత్వం చెప్పినట్లుగా ఎక్కడా కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిబంధనలు అమలు కావడం లేదన్నారు. జిల్లాలో 15 లక్షల టన్నులు ధాన్యం దిగుబడి వస్తుంటే ప్రభుత్వం మాత్రం 5 లక్షల టన్నులు కొనుగోలు చేస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమే అన్నారు. మిగతా 10 లక్షల టన్నులు ఎక్కడ అమ్ముకోవాలని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. బీపీటీ రకం ధాన్యాన్ని మిల్లర్లు అడిగిన ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు పండించిన ధాన్యం మొత్తం ప్రభుత్వమే మిల్లర్లతో సంబంధం లేకుండా కొనుగోలు చేయడమే ఏకైక మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు పి. శ్రీనివాసులు, కార్యదర్శి ఎం. వెంగయ్య, సీయర్ రైతు నాయకులు చంద్రా రాజగోపాల్, ఉపాధ్యక్షుడు ఎస్కే బాబు, వెంకటేశ్వర్లు, రైతులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
## మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన కార్మికులు



**కావలి, మార్చి24 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలోని మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. జనవరి మాసంలో కొంత మందికి పెండింగ్ జీతాలు చెల్లించాలన్నారు. వయసు రిత్యా కార్మికులను తొలగించడం జరిగిందని, వారి ఈపీఎఫ్ సెటిల్ మెంట్ చేయాలన్నారు. వారి కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కొబ్బరినూనె, చెప్పులు, సబ్బులు, యూనిఫారమ్‌లు వెంటనే ఇవ్వాలన్నారు. ఈపిఎఫ్, ఈఎస్ఐ, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కావలి పట్టణ జనాభా లెక్కలప్రకారం కార్మికులను పెంచాలన్నారు. తదితర సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో కార్మికనేతలు మల్లి అంకయ్య, టి.వెంకటేష్, జి.అంకయ్య, ప్రభావతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటు కమీషనర్‌కి సిపిఎం వినతి



**బుచ్చి మార్చి 24 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం బుచ్చినగర పంచాయితీ కమీషనర్ బాలకృష్ణకు సిపిఎం నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అంద జేశారు. పట్టణంలోని పలు సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్యయాత్ర కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని పలు సమస్యలు గుర్తించామన్నారు. కాలువలో పూడికలు తీయ కపోవడంతో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉందని చెప్పారు. పాలకులు దోమల నివారణపై చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళ కట్టలోని జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణలు అసంపూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణాలను త్వరితగతిన చేపట్టి వినియోగంలోకి తీసుకోని రావాలని కోరారు. మౌళిక వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కట్టుబడిపాళెం గ్రామంలో జగనన్న కాలనీలలో త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు చెందుతున్నారని తెలిపారు.అధికారులు ,పాలకులు దీనిపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు షేక్ ఖాదర్‌బాషా, షేక్ మునీర్ పడవల సుబ్రహ్మణ్యం, డివైఎఫ్ఐ నాయకులు కోటయ్య, శ్రీ నివాసులు, మరియు సిపిఎం పార్టీ కార్యకర్తలు,మహిళలు పాల్గోన్నారు.


**గ్రామ పంచాయితీ కార్యాలయము, గంగవరం, కోవూరు మండలం**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం.04/2025 తేది.25-03-2025

**టెండరు ప్రకటన**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా , కోవూరు మండలం , గంగవరం గ్రామ పంచాయితీ 2025-2026 సం॥నకు పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన వారిని ఆర్.ఓ.సి.నెం. 4/2025 తేది. 25.03.2025 నందు టెండర్లు ఆహ్వానించడం జరిగినది . సదరు టెండర్లలో పాల్గొనదలచిన వారు తేది. 02.04.2025 బుధవారం 11.00 నుండి మధ్యాహ్నం 03.00 గంటల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరు కాబడిన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరవబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారము ధరావత్తులు చెల్లించి టెండర్లు ధాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కార్యాలయము పని వేళలలో తెలుపబడును.

| వ.నెం. | టెండర్ వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | తేది.01.04.2025 నుండి 31.03.2026 వరకు గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుద్ధ్యపనులు నిర్వహణ-1, మంచి నీటి సరఫరా నిర్వహణ స్కీము పనులు చేయుటకు - 1 వీధి విద్యుత్ దీపాముల నిర్వహణ-1 మొత్తం 3 (ముగ్గురు)నెలసరి వేతనముతో పనిచేయుటకు ఒక నెలకు ఒక్కరికి వేతన రేటు పొందుపరచి టెండరు ధాఖలు చేయగలరు. (షరతులు వర్తించును) GOMS NO.551 Dt. 27.03.1999 మరియు GOMS NO.57, Dt. 13.02.2019 నిబంధనలకు లోబడియుండవలెను | 100/- ఒక్కో పోస్టుకు |

సం/- ఎస్.కె.నాయబ్ బాషా
పంచాయితీ కార్యదర్శి, గంగవరం గ్రామపంచాయితీ.


## మర్రిపాడు సామాజిక ఆరోగ్యకేంద్రంలో ప్రసవం



**మర్రిపాడు, మార్చి24, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం అల్లంపాడుకు చెందిన ఇర్ల స్రవంతి కి సోమవారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను మర్రిపాడు సామాజిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. ఆమెకు వైద్యం రిక్షలు నిర్వహించారు. స్రవంతి 3కేజీల బాబుకు జన్మనిచ్చిందని వైద్యాధికారి తెలిపారు. పుట్టిన బాబుతోపాటు తల్లి కూడా క్షేమంగాఉన్నట్లు డాక్టర్ తెలిపారు. ఈసందర్భంగా వైద్యాధికారిమాట్లాడుతూ గర్భిణీలు దూరప్రాంతాలకు వెళ్ళకుండా మర్రిపాడు సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఉన్న చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నమ్మి ఓట్లేసిన ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం




**తోటపల్లిగూడూరు, మార్చి 24, ప్రభాత వార్త :** గత వైసీపీ ప్రభుత్వంతో విసిగి వేశారిన ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వంకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం బీజేపీ జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించారని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తించి సోమవారం ప్రజా సమస్యలపై కోటపల్లి గూడూరు మండల కార్యాలయం ఆవరణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ముఖ్య అతిధిగా ఈ ధర్నాలోప ఆల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా కూటమిప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. అందులో సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాజెక్టులు కెనాల్ రిజార్వాయర్లకు బడ్జెట్లో నిధులు కేలరాయించకపోవడం చాలా బాధాకరం అన్నారు. ముఖ్యంగా అన్నికల సమయంలో అప్పటి మాజీ ముఖ్యమంత్రి ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల బహిరంగ సభలో విద్యుత్ ట్రూ ఆఫ్ ఛార్జీలు రద్దు చేస్తూ స్మార్ట్ మీటర్లను తొలగిస్తామని ఆయనతో పాటు ఇవ్వగలం పాదయాత్రలో నారా లోకేష్ కూడా హామీ ఇవ్వడం జరిగింది. దానిని అమలు చేయడంలో కోటపై ప్రభుత్వం విఫలమైందని ఆయన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ముఖ్యంగా అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు స్వాధీనం చేయాలని అలాగే జగనన్న ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కాలువ కట్టలపై ప్రభుత్వ భూముల్లో ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్న ఇళ్లకు రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. అలాగే ఎన్నికల హామీలలో భాగంగా మెగా డీఎస్సీ ఇచ్చి నిరుద్యోగులను ఆదుకుంటామని ఇచ్చిన హామీ త్వరగా పూర్తి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కలిగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్రోల్ పైపులైన్ల నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన ప్రతి రైతుకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు కౌలు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం భూ యజమానితో సంబందం లేకుండా కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలులో కౌలు రైతులకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు పెంచి 200 పని దినాలు కల్పించాలని అర్హులైన వారందరికి జాబ్ కార్డులు మంజూరు చేయాలని అలాగే కూలీలకు బకాయిలను వెంటనే చెల్లించాలని ఈ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లోని పేదవారికి కూడా అందే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వానికి సూచన చేశారు. అలాగే గిరిజన కాలనీలు దళితవాడలు పేదల నివాస ప్రాంతాల్లో స్మశాన వాటికలు ఏర్పాటు చేసి మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సీఐటీయు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రాజామండల నాయకులు బండి చౌరి,వేగూరు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లు మరింత వేగవంతం చేయాలి



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మార్చి నెలాఖరులోగా నూరుశాతం పన్నులు వసూలు చేసేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో సోమవారం ఆయన పంచాయతీ కార్యదర్శులతో పన్నుల వసూల్లపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సంద ర్భంగా పోతిరెడ్డిపాలెం పరిధిలో ఉన్న రైస్ మిల్లు నుంచి లైసెన్స్ ఫీజు రూపేనా రూ. 30 వేలు పంచాయతీకి జమ అయింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావుకు పలు సూచనలు చేశారు.

## శనగ, కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వరికుంటపాడు, మార్చి24, ప్రభాతవార్త :** మండలంలో రైతులు సాగు చేసిన శనగ, కంది ఉత్పత్తులను ప్రభుత్వ కనీస మద్దతు ధరకు అమ్ముకొనుటకు వీలుగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మార్క్‌ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పవన్ కుమార్ తెలియజేశారు. సోమవారం విరువూరు రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రంలో మార్క్‌ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ రైతుల ఉపండించిన పంట ఉత్పత్తులక ప్రైవేటు మార్కెట్‌లో ధరలు ఆశాజనకంగా లేనట్లయితే తక్కువ ధరలకు దళారులకు అమ్ముకొని నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకున్నట్లయితే శనగ ఒక క్వింటాలుకు రూ.5650 రూపాయలు, కంది ఒక క్వింటాలుకు రూ.7550 రూపాయలు కనీస మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు వారు సాగు చేసిన కంది పంటను కూడా కొనుగోలు చేయాల్సిందిగా మార్క్‌ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌ను అభ్యర్ధించగా, ఈ కొనుగోలు కేంద్రంలో శనగలతో పాటు కందులను కూడా కొనుగోలు చేయుటకు నిర్ణయం తీసుకున్నారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి 14 శాతం కన్నా తేమ తక్కువగా ఉన్న ఉత్పత్తులను కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోదలచిన రైతులు ముందు తమ వ్యవసాయ సహాయకుని వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ నిర్వాహకులు సుధాకర్, మార్క్‌ఫెడ్ సిబ్బంది వేణు, విరువూరు వ్యవసాయ సహాయకులు శారద, రైతులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగం అవాస్తవం

**- సీడీపీఓ పద్మజాకుమారి**



**వింజమూరు, మార్చి 24, ప్రభాతవార్త :** వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో జరుగుతున్న పోషణ్ బి పడాయి బి కార్యక్రమంలో నిధులు దుర్వినియోగం జరగలేదని సీడీపీఓ పద్మజా కుమారి తెలిపారు. ఇటీవల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో వింజమూరు కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాల పరిధిలోని 220 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు 32 మినీ అంగన్‌వాడీ కేంద్రాలకు 11 సెక్టార్లలోని కార్యకర్తలకు పోషన్ బి పడాయి బి శిక్షణ అందించడం జరిగిందని ఆమె తెలిపారు. శిక్షణకు హాజరైన వారికి మూడు రోజులు శిక్షణకు 1530 రూపాయలు వంతున ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. వారికి భోజనం స్నాక్స్, టీ, శిక్షణ సామాగ్రితో పాటు టీఏ కూడా అందించడం జరిగిందన్నారు. అంతే తప్ప వారి నిధులను ఎవరు భక్ష చేయలేదని ఆమె తెలిపారు. ఈ విషయంపై ఎలాంటి విచారణ అయినా ఉన్నతాధికారులు చేయవచ్చని ఆమె తెలిపారు.

## సమస్యలపై వినతిపత్రం



**బిట్రగుంట మార్చి 24 ప్రభాతవార్త :** మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని అంటూ సిపిఎం నాయకులు బోగోలు ఎంపీడీవో సుబ్రమణ్యం కు వినతిపత్ర సమర్పించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని సిపిఎం నాయకులు తుమ్మల వెంకయ్య చెప్పారు. బోగో లు, విశ్వనాథరావుపేట మేజర్ పంచాయ తీలలో పారిశుద్ధం తాండవిస్తుందని సిపిఎం నాయకులు తుమ్మల వెంకయ్య అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా త్రాగునీటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా వినియోగం రాకుండా నిలిచిపోయిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ను త్వరగతన వినాయకులకు తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి . సిఐటియు ఎస్.కె అన్వర్ భాషతదితరులు పాల్గొన్నారు..

## చెరువుల చేపల వేలంపాట

**జలదంకి,మార్చి24,ప్రభాతవార్తః**జలదంకి పంచాయతి పరిదిలోని చెరువులు,కుంటల చేపల వేలంపాట సోమవారం నిర్వహించారు.స్థానిక సచివాలయంలో చేపట్టిన వేలం సర్పంచ్ అనూరాధ అధ్యక్షతన జరిగింది.పంచాయతి పరిదిలోని పలువురు ఈవేలంలో పాల్గొనగ కార్యదర్శి వెంకటేశ్వర్లు నిభందనలు వివరించి తగు డిపాజిట్లు కట్టించారు.జలదంకి పెద్దచెరువు హక్కుహెచ్చుపాటదారుడైన ఎంపిటిసి సభ్యుడు కుట్టుబోయిన మాధవరావు యాదవ్ దక్కించుకున్నాడు,అలాగే టంకంవారిపాళెం చెరువుకు సంబందించి ఎవరుకూడ ముందుకు రాకపోవడంతో వాయిదవేశారు.తూర్పుదొరువును ఆతిన చైతన్య యాదవ్,లేదోట,గంగమ్మ చెరువు కోఆప్షన్ సభ్యుడు ఎస్కె ఫయాజ్ దక్కించుకున్నాడు.ఈవేలంను ఇఓపిఆర్అండ్ ఆర్డి మహేశ్వరిపర్యవేక్షించగఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి,కూటమి నేతలు పులిగుంట మధు మోహన్‌రెడ్డి,వడ్డే శ్రీనాద్‌రెడ్డి,ముడి కిషోర్‌రెడ్డి,నిమ్మలపల్లి రామచైతన్య,గంట అశోక్,పెద్దచెరువు ప్రసిడెంట్ గంట సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ధాన్యం అన్‌లోడ్ చేసుకోవాలి



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని సీఎంఆర్ కింద ఎంపిక చేసిన రైస్ మిల్లులను కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మిల్లర్లతో మాట్లాడుతూ రైతుల నుంచి లారీలో వచ్చిన ధాన్యాన్ని సకాలంలో అన్‌లోడ్ చేసేలా మిల్లర్లు సహకరించాలన్నారు. అదేవిధంగా గోతాలు సకాలంలో పీపీసీ సెంటర్లకు పంపించాలని ఈ సందర్భంగా ఆయన మిల్లర్లకు సూచించారు. ఇంకా ఎవరైనా బ్యాంక్ గ్యారెంటీ పెండింగ్ ఉంటే వారు వెంటనే క్లియర్ చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## 28న సాధారణ సర్వసభ్య సమావేశం

**చేజర్ల మార్చి 24 ప్రభాతవార్త :** చేజర్ల మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 28 వ తేది ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య 16 వ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ విజయలలిత తెలిపారు.ఈ సందర్భంగా సమావేశంలో అ జెండాలో ఉన్న అంశాలు వ్యవసాయం ఆరోగ్యం త్రాగునీరు ఉపాధీ హామి తదితర అంశాలపై సమావేశంలో చర్చించుకుటున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి మండల అధికారులు, ప్రజాప్రతినిదులు హాజరు కావాలని కోరారు.

## ప్రజాసమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలు చేస్తాం
## ధర్నాలో సిపిఎం నేతల హెచ్చరికలు




**కావలి, మార్చి24 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలో సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించకపోతే ప్రజా ఉద్యమాలు చేపడతామని సిపిఎం నేతలు తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. సోమవారం కావలి మున్సిపల్ కార్యాలయంవద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ జి. శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచల య్య మాట్లాడారు. కావలి మున్సిపాలిటి పరిధిలో ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు పదిరోజులపాటు చైత న్యయాత్రలు జరిపామన్నారు. ప్రజలనుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలు రకరకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ఘోరంగా వైఫ ల్యం చెందారన్నారు. మున్సిపాలిటి పరిధిలోని ముసునూరు ఇందిరమ్మకాలని, ముసునూరు, పెంకుల ఫ్యాక్టరీ గిరిజనకాలని, చెరువుకట్ట గిరిజనకాలని, వెంగయ్యగారిపాలెం, తదితర ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. రోజుమార్చిరోజు నీళ్ల వస్తున్నా అరకొరగానే ఉన్నాయన్నారు. దీంతో త్రాగు నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంటిపన్నులు, కుళాయిపన్నులు వేలాదిరూపాయలు వచ్చాయన్నారు. ఎప్పుడెప్పుడో పాతబకాయిలను కలిపి భారీమొత్తంలో పన్నులు చెల్లించాలని ప్రజలపై మున్సిపల్ అధికారులు వత్తిడి తెస్తున్నారన్నారు. పేదలపై ఇది సరైన విధానం కాదన్నారు. పేదలపై భారాలు మోపి డబ్బులు గుంజాలని చూడడం దారుణమన్నారు. పట్టణంలో పేదలు ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులులేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెన్షన్లు రావాల్సి ఉందన్నారు. సదరన్ సర్టిఫికెట్లు సక్రమంగా ఇవ్వనందున అర్హులైన ప్రజలు పెన్షన్‌కు దూరమయ్యారన్నారు. మద్దూరుపాడు టిట్కో అపార్టుమెంట్లో కొంతమంది లబ్దిదారులకు ఇళ్ల ఇంకా ఇవ్వాల్సి ఉందన్నారు. సవంత్సరాలు గడుస్తున్నప్పటికి పేదల స్వంత ఇంటికల, ఆశ నెరవేరలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయడం లేదన్నారు. రెండువిడతలుగా కరెంటుచార్జీలు పెంచి భారం మోపుతుందన్నారు. కరెంటుచార్జీలు, ఇంటి పన్నులు, నీటిపన్నులు ఇతర యూజర్ చార్జీలపేరుతో ప్రజల డబ్బులు గుంజి ఖజానా నింపుకోవాలని చూడడం దుర్మార్గమైన విషయమన్నారు. కావలి పట్టణంలోని సమస్యలన్ని యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, లేకుంటే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటి సభ్యులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, జి.మధుసూధన్‌రావు, నాయకులు కె.చెన్నయ్య, రమణయ్య, ఎస్.కె.మస్తాన్‌తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగర జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నెల్లూరు,మార్చి 24 ప్రభాతవార్త : విద్య** పవిత్ర రంజాన్‌మాసంలో నిష్టగాఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులకు జనసేన జిల్లా కార్యదర్శి షేక్‌ఆలియా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసారు. సోమవారం సాయంత్రం నగరంలోని నవాబుపేటలో ఉన్న బాబా మియా మసీదువద్దఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ముముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.ఎంతో క్రమశిక్షణగా ఉంటూ అల్లామార్గంలో రంజాన్‌మాసం గడుపుకునే ముస్లిం సోదరులకోసం ఆత్మీయ విందుఇఫ్తార్ దావాత్ రూపంలో అందించామన్నారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా కలిసి వుండేలా సుభిక్షంగా వుండేలా ప్రార్థనలు చేయాలని ముస్లిం సోదరులను కోరడం జరిగిందన్నారు. ఆత్మీయ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా సుజయ్ బాబు కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, రిజినల్ కోఆర్డినేటర్ గుడ్లూరు నాగరత్నం,నగర ప్రధాన కార్యదర్శి శనివారపు అజయ్‌బాబు, ఐటీ కోఆర్డినేటర్ చరణ్‌రామ్, నగరకార్యదర్శి ఆముదాల సుమంత్,బబ్బుమియ్య మసీద్ నిర్వాహకులు కాసిం, ముజాహిద్,మొహమ్మద్‌అలీ,ముజ్జు,ఆరిఫ్,అజీజ్ నెల్లూరు నగర జనసేన నాయకులు బాలు,మల్లిక,మణి,లోకేష్, సిసింద్రీ పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులను సత్కరించిన టిడిపి నేత ఖాజామస్తాన్



**కలిగిరి, మార్చి24 ప్రభాతవార్త** కలిగిరి మండలం ఎరుకలరెడ్డిపాలెం గ్రామంనందు ఏప్రిల్ 3వ తేదీన అదే గ్రామానికి చెందిన టిడిపినేత ఖాజా మస్తాన్,నూర్‌జహాన్ దంపతులు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని షేక్.ఖాజామస్తాన్ తెలియచేశారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పలు సేవాకార్యక్రమాలను ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్, కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిల చేతులమీదుగా చేపడుతున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి సోమవారం ఎరుకులరెడ్డిపాలెం పంచాయితి సర్పంచ్ మేకల విజయలక్ష్మమ్మ ఆమె భర్త మేకల కొండస్వామిని వారి కుమారుడు మేకల మధును ఆహ్వానించడం జరిగిందన్నారు. సర్పంచ్ దంపతులకు ఆహ్వాన పత్రికను అందచేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగిందని తెలియచేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బొట్ట రాధాకృష్ణయ్యను కూడా ఆహ్వానించడం జరిగిందని తెలియచేశారు. ఈ సందర్భంగా టిడిపినేత షేక్.ఖాజామస్తాన్ సోమవారం ఈ కార్యక్రమంలో ఎరుకులరెడ్డిపాలెం గ్రామ టిడిపి నాయకులు షేక్.రంతుల్లా, షేక్. నాయబ్‌రసూల్, షేక్.మస్తాన్‌సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపెంటరోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటే సహించేదిలేదు



**కావలిరూరల్, మార్చి24 ప్రభాతవార్త** తుమ్మలపెంట రోడ్డునిర్మాణానికి కొందరు అడ్డంకులు వేస్తున్నారని ఎవరు ఎన్ని అడ్డంకులు వేసినా సహించేదిలేదని రోడ్డునిర్మాణాన్ని పూర్తిచేయడం తథ్యమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియచేశారు. కావలి రూరల్ మండలం కొత్తసత్రం గ్రామంనందు శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవ కార్యక్రమంలో సోమవారం కావలి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయనకు గ్రామస్తులు, టిడిపి నాయకులు, ఆలయకమిటి సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతషాలతో ఉండాలని కోరారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొత్తసత్రం గ్రామంనందు గత పదేళ్లుగా ఐదువందలమంది రైతులు అనుభవంలో ఉన్న పొలాలకు పట్టాలివ్వలేదని, పొలాలిచ్చి పట్టాలు ఇవ్వకపోవడంతో ఏ పథకానికి వారు అర్హులు కాకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ విషయంపై తహశీల్దారు, జిల్లా కలెక్టరుతో మాట్లాడి తక్షణం పట్టాలు వచ్చేలా కృషిచేస్తామని తెలియచేశారు. గ్రామంలోని స్కూలు విద్యార్థులకు, అలాగే గ్రామప్రజలకు అనువుగా ఉండే స్థలంలో స్వంత నిధులతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేస్తానని తెలియచేశారు. నియోజకవర్గంలోని గ్రామాలలో త్రీఫేస్ కరెంటు ఉండేలా చర్యలు తీసుకుంటానని, పనులు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాలలో నిరంతరం విద్యుత్ ఉండేలా చూస్తానని తెలిపారు. గ్రామంలో సిమెంటు రోడ్లకోసం అరవై లక్షలరూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. 52 కోట్లరూపాయలతో కొండేపి డ్రైన్‌కు త్వరలో మోక్షం కలుగనుందని తెలియచేశారు. నీటిని సరిగా సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ఆయకట్టును స్థిరీకరించాలని ఇటీవల అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని తెలియచేశారు. రాష్ట్రం బాగుకోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేస్తున్నారని తెలియచేశారు. ఆయన సహకారంతో కావలి నియోజకవర్గంలో భారీగా పరిశ్రమలు రానున్నాయని, యువతకు భారీగా ఉద్యోగాలు లభించనున్నాయని తెలియచేశారు. ఇళ్లులేని ప్రతి ఒక్కరికి ఇళ్ల మంజూరు చేయిస్తామని, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం 3 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. సూపర్‌సిక్స్ పథకాలలో భాగంగా మే నెలలో తల్లికివందనం,అన్నదాత సుఖీభవ పథకాలు ప్రారంభం కానున్నాయని తెలియచేశారు. ఉచితబస్సుపై ఇతర రాష్ట్రాలలో అధ్యయనం జరుగుతుందని త్వరలోనే మహిళలకు ఉచితబస్సు ప్రయాణం లభిస్తుందని తెలియచేశారు. ఎమ్మెల్యేగా కాకుండా కావలిని కాపుకాసే సేవకుడిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియచేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియచేస్తే పరిష్కరిస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, కావలి నియోజకవర్గ జనసేన నాయకులు సిద్ధు, రాష్ట్ర బిసి సాధికారసమితి సభ్యులు సోమయ్యగారి రమణ, విక్రమ్‌రెడ్డి, మస్తాన్, పులి రమేష్, కొండూరు తిరుపతి, ఉప్పాల దినేష్, రవీంద్ర, తాతయ్య, చిట్టిబాబు, శ్రీనివాసులు, గ్రామకాపులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కందుకూరు పట్టణంలో రూ.1.37 కోట్లతో వివిధ పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే



**కందుకూరు, మార్చి 24, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని 30వ వార్డు నాంచారమ్మ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైన్‌కు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని శంకుస్థాపన చేశారు. కందుకూరు పట్టణంలోని ఓవీ రోడ్డులో శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా కందుకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చలి వేంద్రంను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. పట్టణంలోని పామూరు రోడ్డు సర్కిల్లో 1.07 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న జంక్షన్ అభివృద్ధి, స్ట్రోమ్ వాటర్ డ్రైన్ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ముందుగా శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి అధికారులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎనిమిది నెలల్లో సుమారు 6 కోట్ల రూపాయలతో పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేశామని తెలియజేశారు .అదే విధంగా పట్టణంలో ట్రాఫిక్ నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామని దానిలో భాగంగా పామూరు రోడ్డు జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ చేస్తున్నామని, భవిష్యత్తులో పట్టణంలోని అన్ని జంక్షన్స్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఓవీ రోడ్డులో శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించిన అక్కడ ఏర్పాటు చేసిన మజ్జిగను స్థానికులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే.అనూష, మున్సిపల్ ఇంజనీర్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టీడీపీఅధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఘట్టమనేని హరిబాబు, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకట రమణయ్య, కూనం నరేంద్ర, గోచిపాతల మోషే, ఎబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, గొంది నరసింహారావు, మొదడుగు వెంకటేశ్వర్లు, వద్దేళ్ళ రవిచంద్ర, అప్పనబోయిన వెంకట నరసింహం, సవిడిబోయిన వెంకటకృష్ణ, మంచిరాజు వెంకట మురళీకృష్ణ,నల్లబోతుల మురళి,అత్తంటి శివకృష్ణ, గుర్రం మాల్యాద్రి, వద్దేవల్లి వెంకట రావు, పీలా శ్రీనివాసరావు, రాపూరి రామకోటయ్య,గుర్రంమల్లి ఖార్జున, అత్తంటి శ్రీహరి నాయుడు, అత్తోట మధుబాబు, నల్లూరి సూర్య నారాయణ,చుండూరిశ్రీనివాసరావు,మేడా మల్లి ఖార్జున, కొత్తూరు వెంకట సుధాకర్, మురారిశెట్టి వెంకట సుధీర్, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి మెంబర్ సురేష్ చైతన్యకు సన్మానం



**గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త** గూడూరు డివిజన్ స్థాయికి సంబంధించి ప్రభుత్వం నూతనంగా నియమించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబరు దాసరి సురేష్ చైతన్యను యువజన నాయకులు షోడవరం చైతన్యకుమార్,గూడూరు కృష్ణ గూడూరులోని కార్యాలయం నందు సోమవారం మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా దాసరి సురేష్ చైతన్యను శాలువాతో సన్మానం చేసి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



**సైదాపురం, మార్చి 24, ప్రభాతవార్త** మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కారం చేసేందుకు స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం నందు 26వ తేదీన ఉదయం 10.30గంటలకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్లరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా,డివిజనల్,మండలస్థాయి అధికారులు పాల్గొనడంజరుగుతుందనితెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు వినతిపత్రాలను ప్రజలు అందించాలని అన్నారు.

## నాసిరక నిర్మాణాలపై ప్రజల ఆందోళన



**ఇందుకూరుపేట, మార్చి 24, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామంలో ఇటీవల రూ.48కోట్లతో రోడ్ల నిర్మాణ విస్తరణ పనుల లోపాల నాసిరకం నిర్మాణాలపై స్థానిక ప్రజలు తమ ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం పాత్రికేయుల దృష్టికి తెచ్చారు.కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,మైపాడు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణంలో సంబంధిత కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. వేసిన రోడ్డు 48 రోజులకే పగుళ్ళు వచ్చి బీటలు భారిందన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే వెంటనే స్పందించి విస్తరణ రోడ్డు పనులు నాణ్యమైన పద్ధతిలో నిర్మించేందుకు చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. మొదటి నుంచి మైపాడు రోడ్డు విస్తరణ పనులపై సర్వత్రా విమర్శలు వినవస్తున్న తరుణంలో సంబందిత అదికారులు మౌనంగా ఉండడాన్ని మైపాడు ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు. గ్రామస్తులు గంపల అనిల్ కుమార్, దేవరపల్లి పరంధామరెడ్డి, వంగర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నజీర్



**నెల్లూరు, మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నార్త్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన షేక్ నజీర్ భాషా ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అజీజ్‌కి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు.

## డమ్మాయపాలెం గ్రామస్తులు టీడీపీలోకి



**నెల్లూరు, మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం** ముత్తుకూరు మండలం డమ్మాయపాలెం పంచాయతీ పరిధిలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో 26 కుటుంబాలు, నగరంలోని వేదాయపాలెంలో ఉన్న సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయంలో సోమిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. పడాల నరసారెడ్డి, సన్నారెడ్డి సుధాకర్, సన్నారెడ్డి కల్పనారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వారికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి టీడీపీ పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. టీడీపీలో చేరిన వారిలో డమ్మాయి శ్రీనివాసులు, వల్లం గంగాధర్, ఇంగిలేల వెంకటరత్నం, ఇల్లపుధన్‌రాజు, గుడిమెట్ల రాఘవయ్య, మూగా శ్రీకాంత్, పోలూరు రవి, పంది శ్రీనివాసులు, కమతం సతీష్, ఉప్పుల సందీప్ గౌడ్, బాలాజీ గౌడ్, నివాస్ గౌడ్, సందు శాంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ




**నెల్లూరు,మార్చి 24, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వంగల సునీత ఆధ్వర్యంలో క్షయ వ్యాధి అవగాహన ర్యాలీనిర్వహించారు.ఈ ర్యాలీ నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయం నుండి గుప్తా సెంటర్ వరకు సాగింది. అనంతరం జిల్లా ఆరోగ్య కార్యాలయం లోని మీటింగ్ హాల్లో టీబీ అవగాహన సదస్సు నందు టీబీ ముక్త్ పంచాయతీ కింద జిల్లాలో ఎంపికైన 25 టీబీ రహిత పంచాయతీ టీబీ ముక్త్ పంచాయతీ సర్టిఫికేట్ మహాత్మాగాంధీ జ్ఞాపికను ఇచ్చారు. టీబీ నిర్మూలన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వివిధ ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లోని డాక్టర్లకు, హెల్త్ సూపర్‌వైజర్లకు సీహెచ్ఓలకు, ల్యాబ్ టెక్నీషియన్లకు ఆశా కార్యకర్తలకు వారు టీబీ నిర్మూలన కార్యక్రమానికి చేసిన కృషిణి గుర్తించి టబీ కార్యక్రమ ఉత్తమ ప్రతిభ పురస్కారాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా వైద్య ఆరోగ్య వాఖ ఆఫీసర్ డాక్టర్ సుజాత మేడం, జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ నిర్మూలనాధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వలీ, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ సి.అమరేంద్ర నాథ్‌రెడ్డి, న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు, డీపీఎంఓ డాక్టర్ రమేష్, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ భవాని రామకృష్ణ, డెమో కనకరత్నం, డీఎంఓ హుస్సేన్ అమ్మ, డీపీసీ విజయకుమార్, డీపీఎస్ శ్రావణ్ కుమార్, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులను అభినందించిన ఎక్సైజ్ ఆఫీసర్స్ అసోసియేషన్



**కోవూరు, మార్చి 24 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురిని శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను వేమిరెడ్డి దంపతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జీవీ ప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ ప్రభాకర్‌రావు, కోశాధికారి ఎస్‌కే మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు ఎం. బాలకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ శ్రీనివాసులు, సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

## దస్తావీజు లేఖరి ఆకస్మిక మరణం

### - అంత్యక్రియలు నిర్వహించిన సుభాష్ సేవా సంఘం



**కోవూరు, మార్చి 24 ప్రభా తవార్త :** కోవూరు తాలూకా ఆఫీస్ ప్రాంతంలో గత సంవత్సరాలుగా దస్తావీజు రైటర్‌గా జీవి తం వెల్లదీస్తున్న పోసిన మల్లికార్జున్ సోమవారం ఆ కార్యాలయ ప్రాంగణంలో మృతి చెందాడు. ఇతని మరణాన్ని వారి కుటుంబ సభ్యులకు చేర్చేందుకు సహచర రైటర్లు, కోవూరు పోలీసు వారు అనేక ప్రయతాననలు చేసినా విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో మల్లికార్జున్ సహచర మిత్రులు జాన్సన్, మిగతా మిత్రుల సహకారంతో సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి కైలాసభూమికి తీసుకువచ్చి అంత్యక్రియలు చేపట్టారు. ఈ సందర్భంగా వీరిని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.

## నిర్దిష్ట గడువులోపు పరిష్కారాలను అందించండి

### అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 24 ప్రభా తవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికను నెల్లూరునగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాల లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ తక్కువగా ఉండటం, వయసు ఎక్కువగా ఉండటం వంటి వివిధ కారణాలతో బ్యాంకుల నుంచి రుణాలు అందలేదని, వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా ఇంకా పూర్తికాని నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయించనున్నామని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందుకున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్ 7, హౌసింగ్ 22, టౌన్ ప్లానింగ్ 17, రెవెన్యూ 6, పబ్లిక్ హెల్త్ 2, ఆఫ్కాస్ 1, హెచ్ సెక్షన్ 1, మొత్తం 58 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, డి.సి.పి పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విఎస్‌యూ ప్రయివేట్ డిగ్రీ,పిజీ కళాశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

### - అధ్యక్ష,కార్యదర్శులుగా ఆర్‌వి.కృష్ణారెడ్డి,మనోహర్‌రెడ్డిలు ఎన్నిక



**నెల్లూరు,మార్చి24 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ పరిధిలోని ప్రయివేట్ డిగ్రీ,పిజీ కళాశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపికైంది. సోమవారం నగరంలోని స్దానిక కృష్ణచైతన్య డిగ్రీకళాశాల సమావేశ మందిరంలో జరిగిన ఈ ఎంపికల్లో అసోసియేషన్ అధ్యక్షులుగా కృష్ణచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, కార్యదర్శిగా నాయుడుపేటకు వేమా డిగ్రీ కళాశాల అదినేత టి.మనోహర్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. అలాగే కోశాధికారిగా పొదల కూరు విజ్ఞాన్ కళాశాల నిర్వాహకులు జి.నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా కావలి ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల నిర్వాహకులు జి.రాజకుమార్‌చౌదరి, గూడూరు శ్రీనివాస డిగ్రీ కళాశాల అధినేత పి.నిరంజన్‌రెడ్డి,ఆత్మకూరు షిర్డిసాయిరాం డిగ్రీ కళాశాల నిర్వాహకులు కెఎస్.రాజు లు ఎంపికైయ్యారు. సహాయ కార్యదర్శులుగా సూళ్లూరుపేట ప్రగతి డిగ్రీ కళాశాల నిర్వాహకులు జే.విజయబాబు, వింజమూరు నేతాజీ డిగ్రీ కళాశాల నిర్వాహకులు జి.రాంగోపాల్, వివేకానంద డిగ్రీ కళాశాల నిర్వాహకులు టి.దినేష్‌వర్ధన్‌లు ఎన్నికైయ్యారు.పాలవర్గ సభ్యులుగారావూస్ డిగ్రీ, పిజీ విద్యాసంస్థల డైరెక్టర్ వై.శివసాకేత్, జెనెక్స్‌విజన్‌డిగ్రీ, పిజీ విద్యాసంస్థల చైర్మన్ ఎన్. వెంగళరెడ్డి,నాయుడుపేట సివిరామన్ డిగ్రీ కళాశాల నిర్వాహకులు ఎం.వెంకటేశ్వర్లు,కావలి శ్రీచైతన్య డిగ్రీ కళాశాల నిర్వాహకులు పి.జానకిరాం, ఆత్మకూరు ఎఎస్ఆర్ డిగ్రీ కళాశాల నిర్వాహకులు ఎం. సుబ్బారెడ్డి, మహిళా ప్రతినిధులుగా చిల్లకూరు ఎస్‌వి.డిగ్రీ కళాశాల నిర్వాహకులు ఎం.బిందులు ఎంపికైయ్యారు. రాష్ట్ర ప్రయివేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి,అధ్యక్షులు గుండారెడ్డి పరిశీలకులుగా సాగిన ఈ ఎంపికల్లో యూనివర్శిటీ పరిధిలోని అన్నీ కళాశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు. కాగా నూతన అసోసియేషన్ ఎంపిక పట్ల ఉపాధ్యాయ సంఘాలు నూతనంగా ఎంపికైన వారికి శుబాకాంక్షలు తెలిపాయి.

## దగదర్తి - బుచ్చి రోడ్డు పనులు ప్రారంభం



**దగదర్తి, మార్చి 24, ప్రభాతవార్త** దగదర్తి నుంచి బుచ్చికి పోయే ఆర్‌అండ్‌బి రోడ్డు దెబ్బతిని ఉండటంతో కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి రోడ్డు పనులు ప్రారంభించారు. చెన్నూరు, తురుమెళ్ళ రోడ్డు పనులు పూర్తి అయిపోయాయి. దగదర్తి, చిన్నూరురోడ్డు, దొంగతూము నుంచి చెన్నూరు వరకు పూర్తై ఉంది. దగదర్తి నుంచి దొంగతూము వరకు రైతులు అలిగేషన్ వల్ల ఆగిపోయి ఉంది. ఆ రోడ్డు కూడా ఎలాగైనా పూర్తి చేస్తానని ఎమ్మెల్యే కావేరి కృష్ణారెడ్డి చెప్తున్నారు. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం : ఎమ్మెల్యే



**లింగసముద్రం, మార్చి 24, ప్రభా తవార్త** అధికారులు ప్రజా దర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పని చేయాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా ధర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లింగసముద్రం మండలంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. లింగసముద్రం మండలంలోని యర్రారెడ్డిపాలెం, పెంట్రాల, ఆర్‌ఆర్ పాలెం, మొగిలిచర్ల పంచాయతీల్లో జీజీపీ ల్యాండ్ లో ఉన్నటువంటి ప్రజలు హౌసింగ్ స్కీమ్ ద్వారా కొత్తగా ఇల్లు నిర్మించుకునేందుకు పొజిషన్ సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని అక్కడ ప్రజలు ఎమ్మెల్యేకి తెలియజేయగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. జాయింట్ కలెక్టర్ త్వరలో ఆయా గ్రామాల్లో రెవెన్యూ అదికారులు గ్రామ సభలు నిర్వహించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ధర్బార్ కార్యక్రమంలో మొత్తం 106 అర్జీలు వివిధ సమస్యలపై వచ్చాయి. వాటిని సంబంధిత అదికారులు పంపించి సమస్యలను త్వరగా పరిష్కరించాల్సిందిగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.సీతామహాలక్ష్మీ, ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల గోపాలపావు, విశ్వనాధపురం సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, టీడీపీ నాయకులు సోంపల్లి మనోహర్, అడపా నరసయ్య, బోయిల్ల కొండపనాయుడు, నీలం బ్రహ్మారెడ్డి, పొలిమేర చిన్న నాగిరెడ్డి, ఉన్నం వీరాస్వామి, పూరిమెట్ల గురునాధం, కూరపాటి శ్రీనివాసులు, మండల స్థాయి అధికారులు, ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచండి: ఎమ్మెల్యే



**లింగసముద్రం, మార్చి24, ప్రభా తవార్త** గ్రామ పంచాయతీలను పరి శుభ్రంగా ఉంచే విధంగా అధికారులు పని చేయాలని శాసనసభ్యులు ఇం టూరి నాగేశ్వరరావు చెప్పారు. సోమ వారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో చిన్నపవని గ్రామ పంచాయ తీ నిదులు ద్వారా కొనుగోలు చేసిన కొత్త ట్రాక్టర్‌ను శాసనసభ్యులు నాగేశ్వరరావు ప్రారంభించి పంచాయతీ కార్యదర్శి రషీద్‌కి అప్ప చెప్పారు. ట్రాక్టర్ ఉపయోగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని చెప్పారు. గ్రామంలో ఎక్కడా కూడా అపరిశుభ్రంగా ఉండకూడదని అందుకు అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సీతా మహాలక్ష్మి, ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు, ఏపీఎం సింహాద్రి, టీడీపీ నాయకులు సోంపల్లి మనోహర్, పంచాయతీ కార్యదర్శి రషీద్ తదితరులు పాల్గొన్నారు.